# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్

శనివారం 29 జూన్ 2024

పేజీలు : 9


## కాంగ్రెస్‌లో చేరిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 28) :బీఆర్ఎస్ పార్టీకి మరోషాక్ తగిలింది. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య బీఆర్ఎస్ పార్టీని వీడి హస్తం గూటికి చేరాడు. డిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఆయనకు సీఎం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఆర్థిక సంస్కరణలకు ఆద్యులు పీవీ

- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 27) : స్థితప్రజ్ఞుడు, బహుభాష గోవిందుడు, నూతన ఆర్థిక విధానాల రూప శిల్పి, భారత దేశ మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు ఢిల్లీలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి దేశ రాజధాని ఢిల్లీ వేదిక అయ్యింది. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ అధికారిక భవన్ లో జరిగింది. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... పీవీ నరసింహారావు తెలంగాణ బిడ్డగా గర్వించదగ్గ విషయమని అన్నారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన వివిధ సంస్కరణలను మరియు భారత ప్రధానిగా, కేంద్ర మానవ వరుణుల శాఖ మంత్రిగా వారు చేసిన అనేక కార్యక్రమాలను ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మ రెడ్డి కొనియాడారు.

## పాఠశాలలో ఉపయోగంలో లేని వస్తువులను తొలగించాలి

### వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 28): పాఠశాలల్లో ఉపయోగంలో లేని వస్తువులను వారం రోజుల్లో తీసివేయలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మిషన్ భగీరథ ఇంటింటి సర్వేపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఎంఈఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ రాజ్ ఇఇలతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో పేరుకుపోయిన పాత ఫర్నిచర్, పాడైన వస్తువులు, పేరుకుపోయిన పుస్తకాలు, కాగితాలను వారం రోజుల్లో తొలగించి పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మిగతా 2లో

## పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చేలా పని చెయ్యాలి : వికారాబాద్ ఎస్పి కె.నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 28): శిక్షణ కాలం ముగిసిన తర్వాత తెలంగాణ పోలీస్ కి మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. మిగతా 2లో

## పరీక్షలను సజావుగా నిర్వహించాలి

### అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 28): తెలంగాణ రాష్ట్రలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వ ర్యంలో నిర్వ హించనున్న పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వ హిం చేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 30 నుంచి జూలై 04 వరకు కొనసాగనున్న డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యా లయాల సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో సమ న్వయ కమిటీ సమావేశం జరిగింది. ఎగ్జామ్ ఏర్పాట్లపై సమీక్ష జరుపుతూ, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మిగతా 2లో

## రాజకీయ విమర్శలు వద్దు - అభివృద్ధికి నిధులు ఇవ్వండి

### కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 28):కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ విమర్శలు చేయకుండా సరైన నిధులు మంజూరు చేసి మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీలో శుక్రవారం కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అధికారికంగా జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది గైర్హాజరయ్యారు.అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ప్రజా పాలన బ్యానర్లో స్థానిక ఎమ్మెల్యేగా తన పేరు ఎందుకు రాయలేదని మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆడబిడ్డకి పెళ్లయితే ఆ బిడ్డకు ప్రభుత్వం తరఫున సాయం అందించాలనే మానవత్వంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలను తీసుకొచ్చారన్నారు.ఆడబిడ్డ పెళ్లయితుంది అంటే చాలు మేనమామగా లక్ష రూపాయలు వాళ్ళింటికి పంపించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీలో 42 కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం కూడా కచ్చితంగా అందరికీ అందే విధంగా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి స్పెషల్ ఫండ్ మంజూరు చేస్తే ఎన్నికల కోడ్ ఉన్నందున అట్టి పనులు ప్రారంభించలేదన్నారు. ఆ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని,దయచేసి నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్పెషల్ ఫండ్ డెవలప్మెంట్ కింద 150 కోట్లు, జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు, హెచ్ఎండి నిధులు 95 కోట్లు కేసీఆర్ మంజూరు చేశారన్నారు.ఆ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే క్యాన్సిల్ చేయడం జరిగిందన్నారు.ఈ ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని పాలనలో మార్పు తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.మార్పు అంటే మాకు వచ్చే నిధులకు ఇంకొంచెం నిధులు ఎక్కువ ఇస్తారని అనుకున్నాము.కానీ ఈరోజు మా నియోజకవర్గానికి ఆ నిధులను ఆపారన్నారు. దయచేసి ప్రజల పట్ల,ఈ ప్రాంతం పట్ల ఏమాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభిమానం ఉంటే బాధ్యతగా నిధులు మంజూరు చేయాలన్నారు.రాజకీయ విమర్శలు చేయకుండా మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి నా బాధ్యత కాబట్టి నిధులను మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో మాధవి రెడ్డి, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి, మేనేజర్ నిర్మల, డిఈ వెంకన్న, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాంజల జనార్ధన్,యంజల అర్జున్, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం
29 జూన్ 2024

# గ్లాస్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

- చెల్లాచెదురుగా మృతదేహాలు.. ఐదుగురి దుర్మరణం
- సంఘటన స్థలాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బక్కని
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీపీఎం, సీపీఐ, కార్మిక సంఘాల నేతలు







షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 28): పరిశ్రమలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కార్మికుల మృతదేహాలు చెల్లా చెదురుగా తీవ్ర భయానక పరిస్థితులు నెలకొల్పిన సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామ సమీపంలోని సౌత్ గ్లాస్ పరిశ్రమలో చోటు చేసుకుంది. పరిశ్రమలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ఐదుగురి కార్మికుల మృతదేహాలు ఛిద్రమై చెల్లా చెదురుగా పడి ఉండడం ప్రమాద తీవ్రతకు అద్దం పడుతుంది. దాదాపు 15 మందికి పైగా కార్మికులు గాయపడినట్లు తెలుస్తుంది. వారిని మెరుగైన చికిత్స నిమిత్తం షాద్‌నగర్, శంషాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించారు. సంఘటన స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, కార్మిక సంక్షేమ సంఘం నాయకుడు పినపాక ప్రభాకర్ సీపీఎం నాయకులు ఈశ్వర్‌నాయక్, శ్రీనునాయక్, సీపీఐ నాయకులు శ్రీనునాయక్‌లు చేరుకొని ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ నిర్వాహకుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే ప్రమాదం జరిగిందన్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. పరిశ్రమ నిర్వాహకులపై హత్యానేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు అక్కడకు చేరుకున్న సీఐ గోపాలకృష్ణ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుతోపాటు పలువురు నేతలను అక్కడి నుంచి వెళ్లిపోవాల్సిందిగా సూచించడంతో తాము కాలక్షేపంకోసం ఇక్కడకు రాలేదని మాజీ ఎమ్మెల్యే సీఐ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న శంషాబాద్ డీసీపీ రాజేష్ సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. ప్రమాద తీరును పరిశీలించి ప్రమాదాకిగల కారణాలను పరిశీలించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు కొనసాగితే ఖచ్చితంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





## మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు 103వ జయంతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 28 ): భారత మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా పివి జ్ఞానభూమి వద్ద జరిగిన కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పలువురు మంత్రులు ప్రజా ప్రతినిధుల కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ గడ్డపై పుట్టి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహానుభావుడు పీవీ నరసింహారావు అని తెలిపారు. అనేక భాషల్లో అనర్గళంగా మాట్లాడే బహుభాషా కోవిదుడు అని కొనియాడారు. ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని తీగల కృష్ణారెడ్డి అన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకనికై దరఖాస్తుల ఆహ్వానం

★బడంగ్పేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక

బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 28):కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆదేశానుసారం స్థానిక బడంగ్పేట్ డిగ్రీ కళాశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి గాను వివిధ సబ్జెక్టులలో బోధించేందుకు అతిథి అధ్యాపకుల నియామకాల కోసం ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేశారు. బోటని ఒకటి, కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్ ఒకటి, కామర్స్ ఒకటి, హిస్టరీ ఒకటి, పొలిటికల్ సైన్స్ 1, మ్యాథమెటిక్స్ ఒకటి, ఇంగ్లీష్ ఒకటి ,మొత్తం 7 సబ్జెక్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. అర్హతలు పీజీలో మినిమం 55 శాతం మార్కులు ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు సంబంధిత సబ్జెక్టులలో పిహెచ్డి కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పీహెచ్డీ అర్హత లేనిపక్షంలో పీజీ అభ్యర్థులను ఎంపిక చేస్తామని అన్నారు. బోధన అనుభవం కలిగిన వారికి వెయిటేజీ ఇస్తామని వీరు తమ సర్వీస్ సర్టిఫికెట్ సమర్పించాలని కోరారు. జీతం ఎంపికైన అభ్యర్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రకారం అవర్లీ 72 గంటలు ప్రాతిపదికన గౌరవ వేతనం లభిస్తుందని అన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్ తో పాటు తమ పూర్తి బయోడేటా తో దరఖాస్తులను జూలై నెల రెండో తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు బడంగ్పేట్ డిగ్రీ కళాశాలలో సమర్పించాలని ఆమె కోరారు.

# పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చేలా పని చెయ్యాలి

**మొదటిపేజీ తరువాయి...**శుక్రవారం వికారాబాద్ లోని శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న కాని స్టేబుళ్లతో ఇంట్రాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వికారాబాద్ డీటీసీలో చాలా ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, వికారాబాద్లో శిక్షణ పొందటం చాలా అదృష్టమన్నారు. శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులలో చాలా వరకు డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన వారు ఉన్నారని, కావున ప్రతి ఒక్కరు శిక్షణ కాలంలో ఇస్తున్న శిక్షణను క్రమశిక్షణతో, ఏకగ్రాతతో, కష్టపడి పూర్తి చేసి తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వచ్చే విధంగా పని చేయాలని సూచించారు. అభ్యర్థులు ప్రతి రోజు ఎదో ఒక మంచి విషయం నేర్చుకోవాలని, ఎవ్వరు కూడా చెడు వ్యసనల జోలికి వెళ్లకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, శిక్షణ కాలం లో చేస్తున్నటువంటి యోగ, మెడిటేషన్, వ్యాయామంలను శిక్షణ అనంతరం కూడా కొనసాగిస్తూ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. జులై 1 నుండి మారుతున్న చట్టాల పైన, సైబర్ నేరాలు, ఫైనాన్సియల్ ఫ్రాడ్స్ పైన కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం డీటీసీలోని తరగతి గదులు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, బ్యారక్లను, కిచన్ రూంలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డీటీసీ ప్రిన్సిపాల్ మురళిధర్, డీటీసీ డిఎస్పి విజయ్ కుమార్, ఎఆర్ డిఎస్పి వీరేష్, డీటీసీ ఇన్స్పెక్టర్ వెంకట్రాం, పీసీఆర్ ఇన్స్పెక్టర్ ప్రమిల, ఆర్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఉపయోగంలో లేని వస్తువులను తొలగించాలి

**మొదటిపేజీ తరువాయి...**

ప్రహారి గోడలు లేని పాఠశాలలకు ఇనుప కంచేతో ప్రహారీ ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టే పనుల్లో ఎలాంటి నాణ్యతలోపం ఉండకూడదని తెలిపారు. విద్యుత్ పనుల్లో భాగంగా తరగతులకు అనుగుణంగా ట్యూబ్ లైట్లు అమర్చాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత కంపెనీలకు సంబంధించిన ఫ్యానులను మాత్రమే అమర్చాలని తెలిపారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యత పనులను తనిఖీ చేసేందుకు పరిశీలన అధికారులను, ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో చేపట్టక ముందు, పనులు చేసిన తర్వాత ఫోటోలు తీసి సమర్పించాలని సూచించారు. కోడంగల్ మండలం, గుండ్లకుంట పాఠశాలలో టాయిలెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, మండల ప్రత్యేక అధికారులు రామ్ రెడ్డి, దీపా రెడ్డి, సత్తార్, మల్లేశం, వినయ్ కుమార్, గోపాల్, వీర భద్రరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజీస్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలను సజావుగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామకం రాత పరీక్షలలో నిర్ణీత తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9:30 గంటల లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మధ్యాహ్నం 2: 00 గంటల లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఆలస్యమైతే పరీక్షా కేంద్రానికి అనుమతి జరగదు అన్నారు. పరీక్షలు సాఫీగా కొనసాగేలా సంబంధిత అధికారులతో పాటు చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో నిరంత విద్యుత్ సరఫరా ఉండెలా చూడాలని మంచినీరు ఫస్ట్ ఎయిడ్ చికిత్స కు ఏ ఎన్ ఎం లను ఏర్పాటు చేయాలని సమయాన్నికూలంగా ఆర్టీసీ బస్సులను నడపాలని అన్నారు. బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్నందున అభ్యర్థులు కనీసం రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేల చూడాలని, సంబంధించిన అధికారులు అందరూ సమన్వయం తో పని చేయాలని ఆదేశించారు.

# కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బీటెక్ డిగ్రీ

హైదరాబాద్, మేజర్ న్యూస్: రిషిహుడ్ యూనివర్శిటీ సహ కారంతో తన ఆన్ క్యాంపస్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ విజయవంతమైన తర్వాత.. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఎస్టీ) పూణేలోని అజీంక్యా డీవై పాటిల్ విశ్వ విద్యాలయం (ఏడీ వైపీయూ)తో భాగ స్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో భారత్‌లో మొట్టమొదటి కంప్యూ టర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బీటెక్ డిగ్రీని అందిస్తుంది. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఎన్ ఎస్ టీకి దరఖాస్తులు వస్తున్నాయి. తాజా భాగస్వామ్యంతో దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు అత్యుత్తమ సాంకేతిక విద్యను సులభంగా యాక్సెస్ చేయగలరు. ఈ కార్యక్రమం యూజీసీ, ఏఐసీటీఈ ఆమోదం పొందింది. అత్యున్నత నాణ్యత, భవిష్యత్తు సన్నద్ధమైన విద్యను నిర్ధారిస్తుంది.

ఈ సందర్భంగా న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సహ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మహేశ్వరి మాట్లాడుతూ ఎన్ ఎస్ టీ, రిషిహుడ్ విశ్వవిద్యాలయం విజయం మధ్య భారతదేశంలో మా ఉనికిని విస్తరించడానికి మమ్మల్ని ప్రేరేపించిందన్నారు. రేపటి టెక్ లీడర్‌లను రూపొందించడానికి విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే మా ఉమ్మడి లక్ష్యం కోసం కలిశామన్నారు. నిజ జీవితంలో సవాళ్లను అధిగమించే నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఎదురుచూస్తున్నామని తెలిపారు. ఎన్ ఎస్ టీ ఫ్లాగ్‌షిప్ బ్యాచ్ విద్యార్థులు మొదటి సంవత్సరంలోనే గొప్ప ప్రపంచ గుర్తింపును సాధించారన్నారు.

మా విద్యార్థులు ఐసీపీసీ అర్హత సాధించారన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయ విద్యార్థుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకమైన కోడింగ్ పోటీ అన్నారు. గూగుల్ సమ్మర్ ఆఫ్ కోడ్ 2024 ద్వారా ?1.25 లక్షల విలువైన ఇంటర్న్‌షిప్‌ని పొందిన మొదటి సంవత్సరం విద్యార్థి మెహక్ ఉన్నారన్నారు.

### మ్యాక్స్ ఫ్యాషన్‌లో అదిరిపోయే మాన్యా సెల్ ప్రారంభం

# అదిరిపోయే ఆఫర్లు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : మ్యాక్స్ ఫ్యాషన్ అదిరిపోయే మాన్యా సెల్ ప్రారంభించింది. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యాషన్ ప్రియుల కోసం మ్యాక్స్ మాన్యా సెల్ రూ. 399 లోపే అందరికీ అందు బాటులోకి వచ్చింది. మరెక్కడా లేని విధంగా ఫ్యాషన్ ప్రయాణాన్ని, అద్భుతమైన ఆఫర్ లను మీకోసం అందిస్తుంది. మ్యాక్స్ మాన్యా సెల్ రూ.399 కంటే తక్కువ ధరకే అన్ని మ్యాక్స్ షోరూమ్స్ లో అందుబాటులో ఉంటుంది. ఈ మేరకు మ్యాక్స్ తన ఫ్యాషన్ ప్రియులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. స్టైలిస్ట్ ఫ్యాషన్ ను ఎంతగానో ఇష్టపడేవారు ఈ మ్యాక్స్ మాన్యా సెల్ ఆఫర్స్ తో థ్రిల్‌ను అనుభవించండి. మీరు ఈరోజు నుంచే మ్యాక్స్ ఫ్యాషన్స్ లో రూ.399 లోపే లభించే అద్భుతమైన కలెక్షన్లను మిస్ అవ్వకండి.

# ధరఖాస్తులు సవరణ చేసుకునే లబ్దిదారులు

# ప్రజా పాలన సేవ కేంద్రాల్లో సరి చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 28): ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా సవరణలు చేసుకోదలచిన వారు ప్రజా పాలన సేవ కేంద్రాల్లో సరి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక తెలిపారు. ప్రజా పాలన సేవ కేంద్రాలను మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వివిధ పథకాలకు ప్రజా పాలనలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, కొందరు అర్జీదారులు దరఖాస్తుల్లో తప్పులు దొర్లిన సందర్భంగా అర్హులైన వారు లబ్ధి పొందకుండా ఉన్నారని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా పాలన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వీలుగా తప్పులను సరి చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి కింద విద్యుత్ బిల్లు, గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పొందని పక్షంలో రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు లు, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదు తో పాటు ప్రజాపాలన సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులో ఉన్న తప్పులను సరి చేసుకొని అర్హులైన అర్జీదారులు ప్రజా పాలన పథకాల ఫలితాలను పొందాలని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

# ఎక్స్‌ఆర్మీ భూమిని ఆక్రమించేందుకు యత్నం

## ప్రభుత్వ పెద్దల అండదండలతోనే చేస్తున్నారని కుటుంబీకుల ఆరోపణ

పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 28): ప్రభుత్వానికి తన తండ్రి సేవలు చేసినందుకు ఆర్మీ భూమిని ఇస్తే కొందరు అక్రమార్కులు తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని మాజీ ఆర్మీ కుమారుడు సలీం ఆరోపించారు. ఎక్స్ ఆర్మీ,ప్రభుత్వ భూములు ఆక్రమించిన లేదా భూములపై కన్నేసిన వైట్ కాలర్ మాఫియాను పై చట్టరిత చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండల పరిధిలోని మంచన్నపల్లి గ్రామంలో ఆర్మీ జవాన్ జాఫర్ కు సర్వేనెంబర్ 273లో 5.00 ఎకరాలు ప్రభుత్వం భూమిని ఇచ్చిందని తెలిపారు. గత 50 సంవత్సరాలుగా తన తండ్రి వారసత్వంగా వస్తున్న భూమిని తామే సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ వద్ద అన్ని రకాల డాక్యుమెంట్లు ఉన్నాయని ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు. ప్రభుత్వాలు మారడంతో కొంతమంది వైట్ కలర్ మాఫియా ప్రభుత్వ పెద్దల అండదండలతో భూ అక్రమణాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అక్రమార్కుల శర నుండి తమ భూమిని కాపాడాలని పోలీసులకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భూ అక్రమణాలకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములను ప్రజలను కాపాడాల్సిన వారే దౌర్జన్యంగా పేదలపై దౌర్జన్యంగా భూ అక్రమణాలకు పాల్పడటం సమంజసం కాదని అన్నారు. భూ అక్రమాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎంత దూరమైన సరే వెళ్లడానికి తమ సిద్ధంగా ఉన్నామని అన్నారు.



రైతు పాత పట్టా పాసు పుస్తకము



పొలంలో ట్రాక్టర్‌తో దున్నుతున్న దృశ్యం.

# నేడు డయల్ యువర్ డిఎం

## హకీంపేట ఆర్టీసీ డిపో డిఎం భవభూతి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 28) :

హకీంపేట ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డిఎం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఎం భవభూతి శుక్రవారం తెలిపారు. శామీర్‌పేట మండలం హకీంపేటలోని ఆర్టీసీ డిపో లో శనివారం మధ్యాహ్నం 3:00 నుంచి 4 గంటల వరకు డయల్ యువ ర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హకీంపేట డిపో పరిధిలోని ప్రజలు తమ సమస్యలను, సూచనలను 9959221644 ఫోన్ నెంబర్‌లో తెలియజేయాలని చెప్పారు. ఈ అవకాశాన్ని కింపేట డిపో పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 28) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల శామీర్‌పేట (జగద్గిరిగుట్ట) డిగ్రీ కోర్సుల గాను దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ బికాం బిఎ, బికాం సిఎ, ఎంపీసీ, ఎమ్మెస్ సిఎస్, ఎంజడ్‌సి, బిజడ్‌సి, ఎంఎస్‌డిఎస్, బిఎస్‌సి హానర్స్ గ్రూపుల్లో విద్యార్థులకు అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇంటర్ పాస్ అయ్యి ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థినిలు నేరుగా కళాశాలకు వచ్చి మీకు నచ్చిన గ్రూపులో చేరవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ తెలిపారు. అర్హులైన విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు.

# క్షేత్ర పాలక ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ



ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 28):

జూన్ 28పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ విష్ణుపురి కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో పద్దెనిమిది అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ, భక్తిశ్రద్దలతో విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్దెనిమిది అడుగుల ఎత్తు విగ్రహాన్ని చల్లా ఇందిరా కృష్ణమూర్తి తన సొంత కర్చులతో ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధినిదులు రాంగోపాల రావు, యాదగిరి గౌడ్, వినయ్ కుమార్. అర్చకులు ఆరుట్ల కరుణాకరాచార్యులు,వేణుగోపాలచార్యులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అమర్నాధ్,అంబదాస్,వినాయక్ లు పెద్ద సంఖ్యలో భక్తులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ని ఢిల్లీ లో మర్యాద పూర్వకంగా కీసర మండల ప్రధానకార్యదర్శి కోల బాల్ రాజ్ యాదవ్, జిల్లా యువ మోర్చ ఉపాధ్యక్షులు నల్లా వెంకట్ రెడ్డి గారు, బస్వరాజు గౌడ్, సదానందరెడ్డిలు కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు... **కీసర,మేజర్ న్యూస్:**

# మైనర్ బాలికను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

- పోక్సో కేసు, రిమాండ్ చేసిన ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడి



పోలీస్‌లకు పట్టుబడ్డ బాలికను వేదించిన వ్యక్తి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 28): అనుకోకుండా ఒక మిస్ కాల్ కలవడంతో ఓ మైనర్ బాలికను వశీకరించుకున్న సంఘటన కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మైనర్ బాలిక ప్రభుత్వ విద్యను అభ్యసిస్తుంది. స్నేహితురాల కు ఫోను చేయబోయి ఒక నెంబర్ మిస్ కావడంతో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తికి మిస్డ్ కాల్ పోవడంతో ఆ మైనర్ బాలికతో స్నేహపూర్వకంగా మాట్లాడడం ప్రారంభించాడు. అంతేకాకుండా ఆ బాలికను అసభ్యకర ప్రవర్తనతో మాటలతో, హింసించడంతో ఆమె తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నెల్లూరు జిల్లాలో కోట మండలం తిమ్మనాయుడు పాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు.

ఆ వ్యక్తిని ఫోను నెంబర్ ద్వారా పట్టుకొని మైనర్ బాలికకు అసభ్యకర మాటలతో వేధించడంతో ఆ వ్యక్తిని అక్కడి నుండి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

# హకీం పేట స్పోర్ట్స్ స్కూల్లో విషాదం

## రెండేళ్ళ బాలుడు మృతి



శామిర్ పేట,మేజర్ న్యూస్(జూన్,28)): చిన్నపిల్లల పట్ల పెద్దల పర్యవేక్షణ కొరవడటంతో అభంశుభం తెలియని చాలామంది చిన్నారులు నిత్యం ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలోనే శామిర్ పేట, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూము కుంట పరిధిలోని స్పోర్ట్స్ స్కూల్ సమీపంలో నర్సరీలో విధులు నిర్వహించేందుకు మధ్యప్రదేశ్‌కు చెందిన సురేందర్ తన కుటుంబంతో ఉంటున్నాడు. సురేందర్ కుమారుడు మానవ్ (2) అనే బాలుడు పక్కనే ఉన్న నీటి గుంతలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## బీజేఎంసీలో రత్నదీప్ సూపర్ మార్కెట్ పనులను నిలిపివేయాలి : కార్పొరేటర్ సాగర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కూడలిలోని బీజాపూర్ హైవే పై ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్ పనులను నిలిపివేయాలని కార్పోరేషన్ 20 వ వార్డు కార్పొరేటర్ సాగర్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. రత్నదీప్ సెలెక్ట్ సూపర్ మార్కెట్‌లో గతంలో అగ్నిప్రమాదం జరిగిందని గుర్తు చేశారు. అగ్ని ప్రమాదంలో తృటిలో ప్రాణనష్టం తప్పిందని వివరించారు. సూపర్ మార్కెట్‌లో ఉన్న రసాయనాల కారణంగా అప్పట్లో భారీగా మంటలు ఎగిసి పడ్డాయని అన్నారు. ఇంత భారీ అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత కూడా ఎలాంటి అగ్నిమాపక అనుమతులు, ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా రత్నదీప్ సెలెక్ట్ సూపర్ మార్కెట్ ఎలా పునః ప్రారంభిస్తున్నారని మండిపడ్డారు. సూపర్‌మార్కెట్ పనులు జరుగుతున్నప్పటికీ ఆ పనులను నిలిపివేయాలని అధికారులను కోరగా వారు పెడచెవిని పెడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. పునః ప్రారంభమవుతున్న సూపర్ మార్కెట్‌లో మరల అగ్ని ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారని అధికారులను ప్రశ్నించారు. దీనికి తోడు ఈ సూపర్‌మార్కెట్ నివాసాల మధ్యలో ఉండటం వల్ల మరల అగ్ని ప్రమాదం జరిగితే పక్కనున్న అపార్టుమెంట్‌లోకి దట్టమైన పొగ వెళ్లి ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సూపర్‌మార్కెట్ నిర్వాహాకులు అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు తీసుకొని పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. దీంతో పాటు అన్ని నిబంధనలతో సూపర్ మార్కెట్ నిర్మించిన తర్వాతనే కార్పోరేషన్ నుంచి కూడా లైసెన్స్ ఇవ్వాలని వివరించారు. కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ సర్కిల్‌నుంచి కిస్మత్‌పూర్ వెళ్లే ప్రధాన కూడలిలో అనుమతులు లేకుండా డబుల్ సెల్లార్ తీసి నిర్మాణాలు చేపడుతున్నారని, ఆ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని తెలిపారు. సెల్లార్ తీసే క్రమంలో ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేస్తున్నారని ఈ నిర్మాణానికి ఆనుకొని విజ్ఞాన్ కాలేజీ ఉందని, ఆ కాలేజీ భవనానికి ప్రమాదం వాటిల్లే ఆస్కారం ఉందని తెలిపారు. అసలు ఆ నిర్మాణానికి అనుమతులు ఎవరు ఇచ్చారని కార్పొరేటర్ టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నించారు.

## విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది



మణికొండ, మేజర్ న్యూస్(జూన్ 28)ః విద్యార్ధులకు సహాయం చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని సంగీత అన్నారు. మణికొండ మున్సిపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టె క్స్ట్ కంపెనీవారు విద్యార్ధులకు ఉచితంగా శుక్రవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, ఓపెన్ టెక్స్ట మేనేజింగ్ డైరెక్టర్ సంగీత పాల్గొని బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోరకై ప్రతి ఒక్కరు ఆర్ధిక సాయం చేయాలని వారు కొరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్, నాయకులు గంగాధర్, ఏర్పుల కుమార్, యూత్ ఫర్ సేవ ఎన్‌జిఓ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 28): తుక్కుగూడ మున్సిపాలిటీ అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఛైర్మన్ మధుమోహన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుక్కుగూడ , సర్దార్ నగర్ మంఖాల్, రావిర్యాలలోని అన్ని వార్డుల అభివృద్ధి పనులకు 8.80 లక్షల రూపాయాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా అమోదించి తీర్మానించారు. తుక్కుగూడ మున్సిపాలిటీని జిహెచ్‌ఎంసిలో విలీనం చేయకుండా కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలోవైస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బోద యాదగిరిరరెడ్డి,తూర్పు అనితా, ఎరుకల శివకుమార్‌గౌడ్, మౌనిక మహేందర్, పద్మశివయ్యగౌడ్, తేజస్వీణి శ్రీకాంత్‌గౌడ్,బాకీ విలాస్,బాదవాత్ రవినాయక్,రెడ్డిగళ్ల సుమన్,జపాల భావన సుధకర్,సప్పిడి లావణ్యరాజు, రాజమోని రాజు,కమీషనర్ వెంకట్‌రాం,మేనేజర్ పర్వతాలు, ఏఈ భార్గవ్ రెడ్డి, పలు శాఖల అధికారులు తదిరులు పాల్గొన్నారు.

## స్వంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 28) ఃచేవెళ్ల మండలం రావులపల్లి గ్రామం నుండి ముడిమ్యాల రెండు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు వర్షాలకు గుంతలు పడి గ్రామ ప్రజలు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడటంతో రావులపల్లి మాజీ సర్పంచ్ గోటూరి రాంచంద్రయ్య, ముడిమ్యాల సహకార సంఘం డైరెక్టర్ కేసారం నరేందర్ స్వంత డబ్బులతోరోడ్డు గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేపట్టారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని గ్రామంలో ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామ ప్రజలు ఇబ్బందులను గుర్తించి రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగిందని తెలిపారు. రోడ్డు మరమ్మత్తులు చేయించిన మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, సహకార సంఘం డైరెక్టర్ కేసారం నరేందర్‌ను గ్రామ ప్రజలు అభినందించారు.

## చేనేత కార్పొరేషన్ ఛైర్మన్‌గా గూడూరు శ్రీనివాస్ ను నియమించాలి

**చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుల విజ్ఞప్తి**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 28):చేనేత కార్పొరేషన్ ఛైర్మన్ గా చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ ను నియమించాలని బుధవారం చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమం లో తెలంగాణ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్, కోణం పెట్ నర్సింగ్ నేత, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 2న ప్రాథమిక సహకార సంఘం అత్యవసర సమావేశం

**సహకార సంఘం ఛైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్**



కందుకూరు, మేజర్ న్యూస్ ( జూన్ 28): కందుకూరు ప్రాథమిక సహకారం సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 2న సర్వసభ్య సమావేశం ఉంటుందని సంఘం ఛైర్మన్ దేవరశెట్టి చంద్రశే ఖర్ శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. రైతుబంధు స్కీం అంశంపై చర్చించుటకు రంగారెడ్డి జిల్లా సహకార సంఘం అధికారి ఆదేశానుసారంతో 2 వ తేది మంగళవారం ఉదయం 10 గంటలకు సహకార సంఘం ఆవరణలో కార్యవర్గ సభ్యులు, సభ్యులు సూచనలు తీసుకుంటున్నారని తెలిపారు. సమావేశానికి సంఘం పాలకవర్గం సభ్యులు,సంఘం సభ్యులు పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు.

## వీధికుక్కల సమస్యల పరిష్కారానికి కృషి

**మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 22 వ వార్డులో వీధికుక్కల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని 22 వ వార్డులోని పలు కాలనీలలో డీడీ కాలనీ, ఆదర్శనగర్, వినాయక్‌నగర్, గాయత్రినగర్ కాలనీలలో కుక్కల సమస్యలతో ఇబ్బందులు పడుతుండటంతో మున్సిపల్ సిబ్బంది, బ్లూ క్రాస్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోరిక మేరకు స్థానికంగా వీధికుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ రమేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 28): కందుకూరు మండలంలోని పలు విద్యుత్ 11 కేవీ ఫీడర్లలలో షిఫ్టింగ్ పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కందుకూరు టౌన్ 11 కెవి, రాచులూర్ 11 కెవి పరిధిలోని గృహ, వ్యవసాయ ఫీడరల్లలో లైన్ షిఫ్టింగ్ పనులు ఉన్నందున ఉదయం 10:30 నుండి 11-30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. దెబ్బడగూడ 11 కెవి, మఖాన్ 11 కెవి పరిధిలో లైన్ షిఫ్టింగ్‌లు, నేదునూరు టౌన్11 కెవి పరిధిలోని మాన్యగూడ, అల్లిఖాన్‌పల్లిలలో కొత్త సర్వీసుల పని నిమిత్తం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్యదారులు, వినియోగదారులు గమనించి సహకరించాలని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

## గంధోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్, (జూన్ 28 ) వచ్చేనెల జూలై 1న హజ్రత్ ఖజీమ్ పాషా ఖాద్రి కాజ్మి ఖాన్కా హే ఖాద్రియ ముసావియా 4వ గంథోత్సవం జులై 1 నుండి భార్గహే సయ్యదునా ముసా ఖాద్రి హైదరాబాద్ లోని పురాణా పూల్ లో నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించి 4 వ గందోత్సవ వాల్ పోస్టర్లను ఆమనగల్లు పట్టణంలోని మహ్మదియా మస్జీద్ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ఖాద్రి, నాయబ్ సదర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ముస్లిం సోదరులు ఈ గంధం మహోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఖత్మ ఖురాన్, సందల్, సమర్పించడంతో పాటు ఉపన్యాస కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ అబూ తాలిబ్, మహ్మద్ అక్బర్, కమిటీ సభ్యులు చాంద్ పాషా, మహబూబ్ అలీ, ఖలీల్, అయ్యుబ్, రహీమ్, కరీం, రహమాన్, బాసీద్ పాల్గొన్నారు.

# కొడంగల్ అభివృద్ధికి మంజూరైన నిధులతో పనులు చేపట్టాలి

● వికారాబాద్, నారాయణపేట జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 28): కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) కింద మంజూరైన నిధులతో నియోజకవర్గ అభివృద్ధి పనులను ప్రారంభించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. శుక్రవారం కొడంగల్ కడా కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి నారాయణపేట, వికారాబాద్ జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. మంజూరైన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తరణ, రోడ్ల అభివృద్ధికి సంబంధించి పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల ఇంజనీయర్‌లు ప్రత్యేక దృష్టి సారిస్తూ పనులను వేగవంతం చేయాలన్నారు. వివిధ కళాశాలల నిర్మాణం కోసం భూ సేకరణ చేపట్టాలని, భూ సేకరణ విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ కింద ప్రతీ ఇంటికి తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ట్యాంకుల నిర్మాణాలు, పైపులైన్‌ల పనుల కోసం అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. కడా కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్ ఢ్యాంల నిర్మాణ పనులు, అటవీ శఖాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై ఎక్కడ కూడా గుంతలు ఉండరాదని, ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలన్నారు. ప్రతీ వారం నిర్వహించే సమీక్షలో ప్రోగ్రెస్ ఉండాలని, కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా, అదే విధంగా వసతి గృహాల నిర్మాణాల కోసం స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని సూచించారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతీ వార్డును పరిశీలించి అక్కడి పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఎంత మంది వైద్యులు, అంబులెన్స్‌లు ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, డీసీహెచ్‌ఎస్ ప్రదీప్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

# అధైర్య పడొద్దు ఏం కాదు

● అస్వస్థతకు గురైన విద్యార్థినిలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ భరోసా



విద్యార్థులతో మాట్లాడుతున్నా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

పరిగి మేజర్ న్యూస్ (జూన్ 28): విద్యార్థినిలు ఎవ్వరూ అధైర్య పడొద్దు ఎవ్వరికీ ఏంకాదని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బాలికలకు ధైర్యం నింపారు. పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న బాలికలు గురువారం రాత్రి అస్వస్థతకు గురికావడంతో పరిగి ప్రభత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరామర్శించారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న విద్యార్థులతో ముచ్చటించారు. చికిత్స పొందిన విద్యార్థులందరికీ ఏం కాలేదని, మీకు కూడా ఏం కాలేదని ధైర్యం ఇచ్చారు. త్వరలోనే డిశ్చార్జి అయి హాస్టల్ కి వెళ్తారని భరోసానిచ్చారు. విద్యార్థుల పరిస్థితిని డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి రేణుక, పరిగి మండల విద్యాధికారి హరిశ్చందర్ తదితరులు ఉన్నారు.



డాక్టర్లతో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 28): విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన పరంధాములు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధుల పట్ల నిబద్ధతో పనిచేశా రని, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించి విద్యార్థులకు చక్కటి బోధన అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్య హరిచంద్ర, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, ప్రముఖ వక్త భాస్కర యోగి, ఎంఈఓ హాబీబ్ అహ్మద్, దోమ ఎంఈఓ హరిచందర్, పిఆర్టియు రాష్ట్ర పత్రికా సంపాదకులు ఇన్నారెడ్డి, కృష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, పీఆర్టియు మండల అధ్యక్షులు వెంకటేష్, గౌరవ అధ్యక్షులు రాఘువేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజు, రాష్ట్ర బాధ్యులు పెంటయ్య, తవుర్య, సతీష్, మాజీ అధ్యక్షులు భాస్కర్ హన్మంతు వెను గోపాల్, రాకేష్ జిల్లా భద్యులు శేఖర్, తిరుపతి రెడ్డి అపర్ణా, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

# కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 28): దోమ మండల కేంద్రంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఇప్పటూరి మల్లేశం, ఆంగోత్ చంద్ర నాయక్ లు గెలుపొందారు. ఈ సందర్భంగా వారికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలి శివకుమార్ రెడ్డి, బాల్ రెడ్డి, బాబర్, దోమల కాంగ్రెస్ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



వస్త్ర దుకాణాన్ని ప్రారంభిస్తున్న ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 28): యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నూతన వస్త్ర దుకాణాన్ని రిబ్బన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా ఏదో ఒక రంగంలో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, జానకిరామ్ చౌహన్, మండల నాయకులు కాటన్ పల్లి అంజిలయ్య, గుడల వెంకటేష్, విష్ణువర్ధన్ రెడ్డి, వస్త్ర దుకాణ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించాలి

● ఏడి సత్యనారాయణ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు



ఏడీ సత్యనారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 28): ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త లైన్ ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్, ఎడి సత్యనారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని చేన్గోముల్ గ్రామంలో నెలకొరిగిన, తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం ఏడి సత్యనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లింగప్ప నాయకులు సుధాకర్ గౌడ్, నవీన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం
29 జూన్ 2024

## బడంగ్‌పేట్ నుండి నాదర్గుల్‌కు వెళ్లే ప్రధాన రహదారిని పట్టించుకోండి...?

▶▶ కార్పొరేషన్ కమిషనర్ రఘుకు వినతి ▶▶ 27వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 28): బడంగ్పేట్ నుండి నాదర్గుల్ కు వెళ్లి ప్రధాన రహదారిని బాగు చేయాలని కమిషనర్ రఘుకు 27వ డివిజన్ కార్పొరేటర్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఎ ం ేహా శ ్ ్ర ం ం నియోజకవర్గంలోని బడంగ్పేట్ నుండి నాదర్గుల్ వెళ్లే రహదారి గత సంవత్సరం హెచ్ఎండిఏ నిధులు మంజూరు అయ్యి టెండర్ ప్రక్రియ పూర్తి అయినా పనులు ప్రారంభం కాలేదని అట్టి పనులను తక్షణమే ప్రారంభించి ప్రజల సమస్యలను తీర్చాలని ఇట్టి పనులను సదరు కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలి వేయడంతో గత 20, 25 రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలతో వాహనదారులు గుంతల్లో పడి తీవ్ర గాయాలకు గురి కావడం జరిగిందని, కావున తక్షణమే ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని అత్యవసరంగా భావించి ఇట్టి పనులను పూర్తి చేయవలసిందిగా 27వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డితోపాటు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.

## క్రీడలు ఆనందాన్ని ఆరోగ్యాన్ని కలిగిస్తాయి

★బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 28): క్రీడలు బాలబాలికలకు యువతి యువకులకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని కలగజేస్తాయని అందుకే యువతి యువకులు బాలబాలికలు ఆటల వైపు కూడా దృష్టి సారించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టీకేఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన టికేఆర్ టి20 ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో పాల్గొని ఆటల్లో గెలు పొందిన జట్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్ ,నిర్వాహకులు బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు జయప్రదం చేయండి : అడ్వకేట్ విజయ్ నాయక్



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 28): నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు ను జయప్రదం చేయాలని బిజెపి భువనగిరి పార్లమెంట్ లీగల్ సేల్ కన్వీనర్ అడ్వకేట్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నూతనంగా అమల్లోకి వచ్చిన చట్టాలను అవగాహన కల్పించాలని ఫోరం ఫర్ నేషనల్ లిస్ట్ థింకర్స్, వారి ఆధ్వర్యంలో జూన్ 30 న ఆదివారం రోజున కేశవ మెమోరియల్ కాలేజీలో సర్దార్ పటేల్ ఆడిటోరియం, నారాయణగూడలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు సురేందర్, జస్టిస్ మాధవి దేవి, జస్టిస్ లక్ష్మీనారాయణ, హాజరవుతున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువకులు, న్యాయవాదులు, సామాజికవేత్తలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

–ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 28) :ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్ అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలోని ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ బడులను పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గురుకుల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. విద్యాధికారుల నిర్లక్ష్యం వీడి ప్రభుత్వ బడులల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడి అరికట్టాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు, స్కూల్ యూనిఫాం అమ్ముతున్న కూడా డీఈవో, ఎంఈవోలు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాధికారులపై చర్యలు తీసుకుని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర మీడియా కార్యదర్శి పానగారి యాదగిరి, జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కావలి గణేష్ తదితరులు ఉన్నారు.

## నార్సింగి మున్సిపల్ ఛైర్మెన్‌పై మాజీ ఛైర్మెన్ చేసిన వాఖ్యలను ఖండించిన కౌన్సిలర్ జీ.శివారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28) : నార్సింగి మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ రేఖాయాదగిరి ప్రస్తుత ఛైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్‌పై చేసిన ఆరోపణలను ఐదవ వార్డు కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ డి.రేఖాయాదగిరి గురువారం పలు పత్రికల్లో తన అనుమతి లేనిది రెండవ వార్డులో ఛైర్మెన్ ఎలా పర్యటిస్తారని ప్రశ్నించడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోపణలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించి మాట్లాడాలని మాజీ ఛైర్మెన్‌కు హితువు పలికారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో అన్ని వార్డులకు సంబంధించిన డంపింగ్ యార్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఉందని, దాన్ని సందర్శించడానికి ఎవ రి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. మున్సిపాలిటీలోని మెజారిటీ కౌన్సిలర్ల అనుమతి తీసుకొని ఛైర్మెన్ పర్యటించారని అన్నారు. ఛైర్మెన్ అన్ని వార్డుల్లో పర్యటించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తుంటే చూసి ఓర్వలేక ఛైర్మెన్‌పై ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని హితువు పలికారు.

## ఘనంగా బీజేఎంసీలో శ్రీ మహా రాజేశ్వరి సమేత బుజిలీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ గ్రామంలో శ్రీ మహా రాజేశ్వరి సమేత బుజిలీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం వేడు కలు మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ దంపతులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ జగద్గు రువుల ఆదిశంకరాచార్య, హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధీశ్వరులు శ్రీశ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి వారు పాల్గొన్నారు. అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా బండ్లగూడ గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28) : రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు కుప్పిరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, అయనాల కృష్ణారావు, మరుబోయిన శివరామిరెడ్డి, తాళ్ల నరేష్ తదితరులు

## సీఎంఆర్‌ఎఫ్‌ఎల్‌ఓసి చెక్కును అందజేసిన మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 28): అనారోగ్యంతో బాధపడుతున్న ఎం చంద్రకళకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కును మాజీ మంత్రి సబితా రెడ్డి అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ కు చెందిన ఎం.చంద్రకళ భర్త శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కొరకు ఆర్థిక స్తోమత లేక మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా అభ్యర్థికి ఆమె ఒక లక్ష యాభై వేలు ముఖ్యమంత్రి సహాయనిది నుంచి ఎల్ఓసి మంజూరు చేయించి ఆ చెక్కును లబ్ధిదారులకు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్, కార్పొరేటర్లు జెనియా భారతమ్మ కొమరయ్య,యాతం పవన్ కుమార్, బిమిడి స్వప్న రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, జీ.రఘునంద చారి, టిఆర్ఎస్ నాయకులు లిక్కీ కృష్ణారెడ్డి, జెనీగా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 28):11 కెవి మామిడిపల్లి ఫీడర్ లో విద్యుత్ వ ం ర వ ్మ త ్త ల కారణంగా ఉదయం 10:30 గంటల నుండి 11 గంటల వరకు మామిడిపల్లి గ్రామం, ముదిరాజ్ కాలనీ,మామిడిపల్లి వెంచర్,విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. అలాగే 11కేవి రాజీవ్ గాంధీ నగర్ ఫీడర్ లో విద్యుత్ మరమత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి 10:30 వరకు ఓమర్ కాలనీ, ఫరూక్ నగర్, చార్మినార్ మజీద్, రాజీవ్ గాంధీ నగర్, అబుషేర్ కాలనీ, బాలాజీ కాలనీ ప్రాంతాలలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వీ సత్యనారాయణ తెలియజేశారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు.

# అస్వస్థతకు గురైన కెజిబీవీ నస్కల్ విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



అస్వస్థతకు గురైన విద్యార్థులతో మాట్లాడుతున్నా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్



కేజీబీవీ ప్రిన్స్ పాల్ తో మాట్లాడుతున్నా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్

పరిగి మేజర్ న్యూస్ (జూన్ 28)ః గురువారం రాత్రి పరిగి మండలం నస్కల్ కేజీబీవీ పాఠశాలలో ఐరన్ టాబ్లెట్లు తీసుకోవడం వల్ల అస్వస్థకు గురైన 26 మంది విద్యార్థులను శుక్రవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పాఠశాలను సందర్శించి పరామర్శించారు. అస్వస్థత కు గురైన విద్యార్థులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మంచి వైద్యం అందేటట్లు చూస్తానని తెలిపారు. ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ కి సూచించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, పండ్లు ఎలా ఉన్నాయని బియ్యం ఎలా ఉన్నాయని అని అడిగి తెలుసుకున్నారు. అరటి పండ్లు పచ్చివి ఉన్నాయని ఇకపై ఇలాంటివి కాకుండా మంచివి అందించాలని సంబంధిత సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మందులు ఎప్పటికప్పుడు చూసుకోవాలని వర్షాకాలం ఉన్నందున మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విద్యార్థుల భోజనం మరియు శుభ్రత లో అలసత్వం వహిస్తే సస్పెండ్ చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఏ అవసరం ఉన్నా ప్రభుత్వం తరపున సంప్రదించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- పరిగి మండల తహసిల్దార్ ఆనందరావు



విద్యార్థులకు కిట్స్ అందజేస్తున్న పరిగి మండల తహసిల్దార్ ఆనందరావు

పరిగి మేజర్ న్యూస్ (జూన్ 28)ః విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పరిగి మండల తహసిల్దార్ ఆనందరావు అన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని ప్రాథమిక బాలికల పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్స్ (బ్యాగులు, మ్యాట్ లు, చెప్పులు) పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. నేటి ఇంటర్నెట్ కాలంలో విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ అభ్యసించాలని పేర్కొన్నారు. ఇంటిదగ్గర తల్లిదండ్రుల ను దృష్టిలో ఉంచుకొని వారి కష్టసుఖాలను ఆలోచించుకుంటూ వారి అభివృద్ధి కోసం విద్యార్థులు కష్టపడి చదివి పేరు ప్రఖ్యాతలు సంపాదించే విధంగా కష్టపడి చదవాలని సూచించారు. మన తల్లిదండ్రుల లాగా మనం కూలి పని చేసు కుంటూ కాకుండా ఉద్యోగాలు సంపాదించే దిశగా ఉన్నతంగా చదువుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని విద్యా ర్థుల కోసం బ్యాగులు మ్యాట్లు చెప్పులు పంపిణీ చేస్తున్నటువంటి అంకిత స్వచ్ఛంద సంస్థలు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కోఆ ర్డినేటర్ ప్రకాష్ కుమార్, కనకాచారి, జర్నలిస్ట్ ఆంజనేయులు, ఎంఆర్‌సి శ్రీశైలం, పాల్గొన్నారు.

# ప్రత్యేకాధికారి రాజేందర్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

- సిద్దులూర్ ఎంపిటిసి గౌసోద్దీన్
- తనపై రౌడీషీట్ ఓపెన్ చేసేందుకు కుట్రలు
- వైస్ ఏపీపీ కొండి రాములు



సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీస్తున్న ఎంపిటిసి గౌసోద్దిన్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 28)ః

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు సర్వసభ్య సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయని వికారాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలు కామిడీ చంద్రకళ కమాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలోని రవీంద్ర మండపంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ చంద్రకళ కమల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీటీసీల పదవి కాలం ముగుస్తుండడంతో మండల సర్వసభ్య సమావేశం ఇదే చివరిది.ఎంపీపీ చంద్రకళ వివిధ శాఖలతో సమీక్ష నిర్వహించారు. పంటలు వేసిన రైతులందరూ పంట నమోదును వ్యవసాయ విస్తీర్ణ అధికారి చేత నమోదు చేసుకోవాలని, లేనిపక్షంలో పంట కొనుగోలు విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాగే బీడు భూములు ఉన్నవాటికి రైతు భరోసా వచ్చే అవకాశాలు లేవని మండల వ్యవసాయ అధికారి జ్యోతి తెలిపారు. పశువులలో ముద్ద చర్మవ్యాధులను నివారించేందుకు రేపటినుండి ముద్ద చర్మ నివారణ టీకాలు వేయడం జరుగుతుందని కొత్తగాడి క్లస్టర్ అధికారి ఉష తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా వివిధ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులకు ఏకరూప వస్తువులను పంపిణీ చేశామని ఎంఈఓ బాబు సింగ్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా వికారాబాద్ మండలంలో 7528 కుటుంబాలకు జాబ్ కార్డులు ఉన్నాయని, ఈ సంవత్సరం 4963 కుటుంబాలకు పనులు కల్పించడము జరిగిందని ఏపీవో శ్రీనివాస్ తెలిపారు. రైతులకు అవసరమకు డ్రిప్స్ అందుబాటులో ఉన్నాయని, ఆయిల్ ఫామ్ సబ్సిడీ కూడా ఉందని ఉద్యాన శాఖ అధికారి అర్చన అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కామిడి చంద్రకళ మాట్లాడుతూ...

ప్రజా ప్రతినిధులకు అధికారులు సహకరించాలని, అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు పాటుపడతారన్నారు, ఎన్నో ఆశలతో ఎంపీపీ,ఎంపీటీసీలు అయిన తమకు ఐదు సంవత్సరాలలో ఎం సాదించలేమని ఆవేదన వ్యక్తంచేశారు. నిధులు లేక ఇబ్బందుల పాలు అయ్యామని అన్నారు.వికారాబాద్ జడ్పిటిసి ప్రమోదీని రెడ్డి మాట్లాడుతూ...అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే ఏదైనా సాధ్యమన్నారు.అందరికి ప్రజలకు సేవ చేసే భాగ్యం మరోసారి కలగాలని ఆకాక్షించారు.అనంతరం వైస్ ఎంపీపీ కొండి రాములు మాట్లాడుతూ... అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తనపై రౌడీ షీటర్ ఓపెన్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజల కోసం ఎంత దూరం అయిన వెళ్తామని అన్నారు.మదన్ పల్లి గ్రామంలో స్మశాన వాటిక లో రేకుల షెడ్స్ వేస్తూ కబ్జా చేసేందుకు పునుకుంటున్నారని తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు.మదన్ పల్లి గ్రామంలో గుడి,ఫారెస్ట్ భూములలో ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు.

సిద్దులూర్ ఎంపీటీసీ గౌసోద్దీన్ మాట్లాడుతూ... గ్రామాలను అభివృద్ధి చేద్దామంటే అధికారులు అడ్డుపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దలూరు గ్రామంలో పనులు చేసేందుకు తీర్మానాలు ఇచ్చేందుకు ప్రత్యేక అధికారి రాజేందర్ రెడ్డి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆయన పై చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి గౌసోద్దీన్ ఎంపీపీ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వినయ్ కుమార్, సూపర్డెంట్ చేన్నారెడ్డి,ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## పది అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల

- **87.03** శాతం మేడ్చల్ విద్యార్థులు ఉత్తీర్ణత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 28)ః

పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షలు జూన్ 3 నుంచి 13 వరకు జరిగిన విషయం తెలిసిందే..మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లాలో ఈ పరీక్షల్లో 87.03 శాతం ఉత్తీర్ణతను సాధించింది. జిల్లా నుంచి మంది మొత్తం 4,881 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 4,248 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ పరీక్షలకు మొత్తం 3,088 మంది విద్యార్థులు హాజర్ కాగా 2,680 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే, 1,793 మంది బాలికలు పరీక్షలు రాయగాఅందులో 1,568 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా జిల్లాలో 87.03 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

# తైబజార్ వేలం



తైబజార్ వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 28): కొడంగల్ పట్టణంలో శుక్రవారం తైబజార్ వేలం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, కమీషనర్ బలరాంనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైబజార్ వేలంలో కొడంగల్‌కు చెందిన సయ్యద్ నాసిర్‌హుసేన్ రూ.4 లక్షల 97వేలకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్‌ను సన్మానించిన అధికారులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 28): ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రతీ మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య చివరి సమావేశం శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో కొడంగల్ అభివృద్ధికి నిధులు మంజూర్ అయ్యాయని, టెండర్‌లు ఇతర పనులు జరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాంరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధుల మంజూర్‌తో రూపురేఖలు మార్చడం హర్షనీయం అన్నారు. వచ్చే నెల 4వ తేదితో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ పదవీ కాలం ముగియడంతో 5 సంవత్సరాల కాలంలో సహకరించిన ఎంపీటీసీలు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, ఎంపీటీసీలను అధికారులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషశ్రీ, కొడంగల్ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ.1.2 కోట్లతో నూతన 8 యంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 28): మండలంలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం కొడంగల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శుక్రవారం రూ.1.2 కోట్లతో నూతన 8 యంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్ తెలిపారు. నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా కోసం దోహదపడుతుందని ఆయన తెలిపారు.

# పాఠశాలల్లో ఉపయోగంలోని వస్తువులను తీసేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 28)ః పాఠశాలల్లో ఉపయోగం లో లేని వస్తువులను వారం రోజుల్లో తీసివేయలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మిషన్ భగీరథ ఇంటింటి సర్వేపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఎంఈఓలు, మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ రాజ్ ఇఇలతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల్లో పేరుకుపోయిన పాత ఫర్నిచర్, పాడయిన వస్తువులు, పేరుకు పోయిన పుస్తకాలు, కాగితాలను వారం రోజుల్లో తొలగించి పాటశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రహరి గోడలు లేని పాఠశాలలకు ఇనుప కంచేతో ప్రహరీ ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టే పనుల్లో ఎలాంటి నాణ్యతలోపం ఉండకూడదని తెలిపారు. విద్యుత్ పనుల్లో భాగంగా తరగతులకు అనుగుణంగా ట్యూబ్ లైట్లు అమర్చాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత కంపెనీలకు సంబంధించిన ఫ్యానులను



జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న అధికారులు

మాత్రమే అమర్చాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యత పనులను తనిఖీ చేసేందుకు పరిశీలన అధికారులను, ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టక ముందు, పనులు చేసిన తర్వాత ఫోటోలు తీసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కోడంగల్ మండలం గుండ్లకుంట పాఠశాలలో టాయిలెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, . మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, మండల ప్రత్యేక అధికారులు రామ్ రెడ్డి, దీపా రెడ్డి, సత్తార్ , మల్లేశం, వినయ్ కుమార్, గోపాల్, వీర భద్రరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజీస్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ వెల్లడి



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 28)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును క్షుణంగా పరిశీలించి అక్కడి పరిస్థితులు,రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.ఆసుపత్రి పనితీరు గురించి అన్ని కోణాల్లో వివరాలను రాబట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని డాక్టర్లను ఆదేశించారు.రోగుల పట్ల ఎవరైన నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. డాక్టర్లు ప్రాతినిధ్యం రోగులకు అందుబాటులో ఉండాలని,ఎవరు అశ్రద్ధ చేసిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్స్ నమోదు వివరాలు తెలిపే వివరాలను తెలుసుకున్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ రావు,ఆసుపత్రి సూపర్ ఇండెంట్ ప్రదీప్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై జనుము విత్తనాలు

## రైతులు వినియోగించు కోవాలి కేశంపేట వ్యవసాయ శాఖ అధికారి



కేశంపేట్, మేనేజర్ న్యూస్, (జూన్ 28):వానాకాలం పంట సీజన్ కు గాను పచ్చి రొట్ట ఎరువులైన జనుము విత్తనాలు రైతులకు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నవి, రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఓ ప్రకటనలోతెలిపారు. కావలసిన రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తో కేశంపేట వ్యవసాయ కార్యాలయం నందు సంప్రదించలని తెలిపారు.జనుము 1 బ్యాగ్ (40కేజీ) 1450 రూపాయలు సబ్సిడీపై ఇస్తున్నామని రైతులకు తెలిపారు.

**వచ్చి రొట్టె ఎరువుతో రైతులకు ఉపయోగాలు:-**

పచ్చిరొట్టె ఎరువును అందించే పచ్చిరొట్ట పైర్ల పెంపకం, వినియోగం చాలా సులభమే కాకుండా తక్కువ ఖర్చుతో భూమికి ఎక్కువ పోషకాలను అందిస్తుంది. జనుము, జీలుగ, పెసర, పిల్లి పెసర, అలసంద వంటి పైర్లను పూ మొగ్గ దశ వరకు పెంచి భూమిలో కలియ దున్నడాన్ని పచ్చిరొట్ట ఎరువుగా పరిగణిస్తారు. పచ్చిరొట్ట పైరు సాగులో జీలుగ, జనుము ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇవి తక్కువ సమయంలో ఎక్కువ రొట్టె పెడతాయి. భూమిలో కలియ దున్నిన తరువాత త్వరగా చివుకుతాయి. ఆకులలో ఎక్కువ నత్రజని శాతం కలిగివుంటాయి. రొట్ట ద్వారా నత్రజనిని ఎక్కువగా పొందుతాయి. ఈ మొక్కలు లెగ్యుం జాతికి చెందినందు వలన ఇవి వేర్లలోని బుడిపెలలో నత్రజనిని స్థిరీకరిస్తాయి. మరలా మొక్కకు అందేలా తోడ్పడతాయి. పచ్చిరోట ఎరువులు స్థూల సేంద్రియ ఎరువులే ఇవి నేలకు సేంద్రియ పదార్థంతో పాటు నత్రజనిని ఇస్తాయి. కానుగ వంటి చెట్ల ఆకులను లేత కొమ్మలను కోసి పొలంలో వేసి కలియ దున్నటం చేయుట వలన తగిన మోతాదులో నత్రజనిని అందజేయవచ్చు. జనుము, జీలుగ, పిల్లి పెసర, పెసర, అలసంద పచ్చిరొట్టె పైర్లగా పూతకు రావడానికి 40 నుండి 50 రోజులు పడుతుంది. వీటిని లేత పూత సమయంలో భూమిలో వేసి కలియదున్నాలి. ఈ విధంగా పచ్చిరొట్టను కలియ దున్నడం వలన భూమి సారవంతం కావడంతో పాటు పంటల దిగుబడులు కూడా అధికంగా ఉంటాయి. పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. రసాయనిక ఎరువుల ఖర్చు, వినియోగితలు తగ్గుతాయి. రైతుకు నాణ్యమైన దిగుబడులు పెరుగుతాయి.

# కాంట్రాక్టర్ల కక్కుర్తి నాసిరకం అభివృద్ధి పనులు

- మండిపడుతున్న ప్రజలు
- కోట్ల రూపాయల వృధా



పగుళ్లు వచ్చిన దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో కాంట్రాక్టర్ల కక్కుర్తితో నాసిరకం పనులతో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. కాంట్రాక్టర్లు ప్రజా ప్రతినిధులు అధికారులు కుమ్మక్కై అభివృద్ధి పనులను అడ్డగోలుగా చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గత 15 రోజుల క్రితం వేసిన సీసీ రోడ్డు పగుళ్లు రావడంతో స్థానికులు కాంట్రాక్టర్, అధికారులపై మండిపడుతున్నారు. కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులు నాసిరకం మెటీరియల్ వాడడం వల్ల రోడ్లు పగుళ్లు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించాల్సిన అధికారులు కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కు కావడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అసహన్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్‌శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు.

# కలెక్టర్ ఆదేశించిన పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

- జనగాం గ్రామంలో చెరువుకట్ట ద్వంసం చేసిన వ్యక్తిపై చెర్య లేవి
- చెరువు కట్ట రాయిని పగలగొట్టిస్తున్న సదరు వ్యక్తి



పెద్దేముల్, మేజర్‌న్యూస్ (జూన్ 28)ః పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో సర్వే నెంబర్ 182 లో నాగి రెడ్డి కుంటను జనగాం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి భారీ యంత్రాలతో పగలగొట్టాడు, అలుగు,తూముతో పాటు సగం వరకు చెరువు కట్టను కూడా తవ్వేశాడు. ఇట్టి విషయమై గ్రామానికి చెందిన చెరువు కట్ట కింది వ్యక్తులు కలెక్టర్ కు ఫిరియాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఇరిగేషన్ ఏ. ఈ. నవీన్ చెరువు కట్టను సందర్శించి, చెరువు కట్టను తవ్వడం నేరం అని, ఆ కట్టను తవ్విన వ్యక్తి పై చెర్యలు తీసుకుంటాము అని ఇన్ని రోజులు గడుస్తున్నా చెర్యలు తీసుకోకపోవడం, చెరువు కట్టను తవ్వింది జనగాం గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిసికూడా ఇరిగేషన్ అధికారులు స్పందించక పోవడం, ఇదంతా చూస్తుంటే ఇరిగేషన్ ఏ. ఈ. నవీన్ సదరు వ్యక్తితో కుమ్మకు అయినట్టు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.చెరువు కట్టను తవ్విన వ్యక్తే నా పట్టభూమిలో కట్ట ను నేనే తవ్విన అని స్వయంగా ఏ. ఈ. నవీన్‌తో వాదించిన వీడియోలు కూడా ఉన్నాయి. నేను చెరువు కట్ట తవ్విన నాకు నోటీసులు ఇవ్వండి అని వాదించినా కూడా ఏ.ఈ. ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోలేదు. శుక్రవారం రోజు చెరువు కట్టకు గల రాయిని తొలగించి ట్రాక్టర్ల ద్వారా ఒకదగ్గర కుప్పగా పోశాడు. ఈ రాయిని తన పొలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు వాడుతున్నాడు. ఇన్ని అక్రమాలకు పాల్పడుతున్న జనగాం గ్రామానికి చెందిన ఆ వ్యక్తిపై చర్యలు తీసుకొని. చెరువు కింద....చెరువునే నమ్ముకున్న పేద రైతులకు న్యాయం చేస్తారో వేచి చూడాలి.

# డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఆహ్వానం



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 28)ః మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో జరగబోయే బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు కావాలని ముఖ్య నాయకులు ఆహ్వానించారు. వారిలో తెలంగాణ రాష్ట్ర దళిత సంఘం నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య కుల్కచర్ల మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, బ్రాహ్మణపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు, రఘురాం, వెంకటయ్య, సాయిబాబు, లక్ష్మణ్, ఎల్లయ్య, నర్సింలు,శ్రీ వెంకటయ్య, ప్రభు, ఆనందం తదితరులు ఉన్నారు.

# నేడు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్యే సబితారెడ్డి రాక

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
- జిల్లా పరిషత్ నిధులు రూ.53,79 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 28): జిల్లా పరిషత్ నిధులు రూ. 53. 79 లక్షల నిధులతో మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలకు రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి వస్తున్నట్లు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి శుక్రవారం పత్రిక ప్రకనటలో తెలిపారు. శనివారం ఉదయం 10:30 గంటలకు లేమూర్ శ్యామగడ్డ కాలనీలో సీసీ రోడ్డు, కందుకూరులో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు,పులిమామిడి అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు, ధన్నారంలో సీసీ రోడ్డులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీటీసీ కోరారు.

## ప్రజా పాలన దరఖాస్తులను చేసుకున్న

# సేవ కేంద్రాల్లో సరి చేసుకోవాలి

### వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 28):ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా సవరణలు చేసుకోదలచిన వారు ప్రజా పాలన సేవ కేంద్రాల్లో సరి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక తెలిపారు. ప్రజా పాలన సేవ కేంద్రాలను మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వివిధ పథకాలకు ప్రజా పాలనలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, కొందరు అర్జీదారులు దరఖాస్తుల్లో తప్పులు దొర్లిన సందర్భంగా అర్హులైన వారు లబ్ధి పొందకుండా ఉన్నారని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా పాలన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వీలుగా తప్పులను సరి



చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి కింద విద్యుత్ బిల్లు, గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పొందని పక్షంలో రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు లు, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదు తో పాటు ప్రజాపాలన సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులో ఉన్న తప్పులను సరి చేసుకొని అర్హులైన అర్జీదారులు ప్రజా పాలన పథకాల ఫలితాలను పొందాలని తెలిపారు.



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాలానగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంటింజెంట్ వర్కర్ కుమారి కుటుంబానికి రూ. 25,000 ల చెక్కును అందిస్తున్న తెలంగాణ నాన్ గెజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్. కార్యక్రమానికి విశిష్ట అదితిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా: కుమార్ బాధిత కుటుంబానికి రూ.5116లు విరాళంగా ఇస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 28)

## రోగులకు ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో క్యూ లైన్‌లో నిలబడ్డ రోగులతో మాట్లాడుతున్నా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

పరిగి మేజర్ న్యూస్ (జూన్ 28)ః

పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందీ కలుగకుండా వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులు సూచించారు. శుక్రవారం ఆసుపత్రిని సందర్శించిన ఆయన ఒపి లైన్ క్యు పెద్ద ఎత్తున నిలబడటంతో రోగులతో నేరుగా మాట్లాడారు. క్యూ లైన్లో ఎందుకు నిలబడ్డారని, ఎంత సేపటి నుండి లైన్ లో నిలబడ్డారని అడిగి తెలుసుకున్నారు. ఇకపై నుండి ఆసుపత్రిలో ఇలా రోగులు ఇబ్బంది పడుతూ లైన్4లో నిలబడకుండా నేరుగా ఆధార్ కార్డు ద్వారా ఒపి చూసి పంపించాలని డాక్టర్లకు సూచించారు.

## ఆత్మీయుల మధ్య చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు



చీర్యాల ఆలయంలో ఆలయ చైర్మన్‌కు వేదపండితుల ఆశీర్వచనం అందజేస్తున్న దృశ్యం

కీసర,మేజర్ న్యూస్: చీర్యాల లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు ఆత్మీయులు, కుటుంబసభ్యుల తో వైభవంగా జరిగాయి. శుక్రవారం చైర్మన్ లక్ష్మీనారాయణ పుట్టినరోజు పురస్కరించుకుని చిర్యాల్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆలయ చైర్మన్‌కు స్వామి శేష వస్త్రాలు తీర్థప్రసాదా లతో వేద ఆశీర్వచనం అందజేశారు. భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు అభిమానుల మధ్య వేడుకలు జరిగాయి మండలంలోని వివిధ పార్టీ లకు చెందిన వారు ఆలయ చైర్మన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి శాలువా తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మి నారాయణ,ఆలయ ధర్మకర్త మల్లారపు శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## యాదయ్య కాంగ్రెస్‌లోకి చేరడాన్ని నీరసిస్తూ నేడు ఆమరణ నిరాహార దీక్ష

### నవాబు పేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్

నవాబు పేట, మేజర్ న్యూస్ (జూన్ 28): చేవెళ్ల ఎంఎల్ఎ కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలోకి చేరడాన్ని వ్యతిరేకిస్తూ వికారాబాద్ జిల్లా, నవాబు పేట మండల కేంద్రంలో నేడు శనివారం ఉదయం పది గంటలకు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటానని నవాబు పేట మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ఎంఎల్ఎ యాదయ్యను పార్టీలోకి చేర్చుకోవడంపై పునరాలో చించుకోవాలని కోరారు.గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నో రకాలుగా హింసించిన కాలే యాదయ్యను పార్టీలోకి చేర్చు కోవడంలో పునరాలోచించుకోవాలన్నారు. చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. కార్యకర్తల అభిప్రాయాలు మనోభావాలను అధిష్టానం పరిగణలోకి తీసుకోవాలని కోరారు.



## పాఠశాలలలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### ఎంపీడీవో రామకృష్ణ నాయక్



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 28)ః అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలలో చేసిన అభివృద్ధిపనులను వినియోగంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉంచాలని కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పలు అభివృద్ధిపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అబివృద్ధిపనుల్లో నాణ్యత లేకుంటే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిర్వహించిన అబివృద్ధిపనులను త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు కల్గించేవిధంగా పనుల నిర్వహణ ఉండకూడదని అన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుల్కచర్ల తైబజార్ భహిరంగ వేలం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 28)ః కుల్కచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని సంతకు తైబజార్ భహిరంగ వేలాన్ని నేడు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్, కుల్కచర్ల గ్రామ ప్రత్యేకాధికారి మురళీధర్, కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పెర్కొన్నారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. శనివారం ఉదయం 9:30 నిమిషాల వరకు కుల్కచర్ల గ్రామపంచాయతీ రైబజార్లో పాల్గొనదలిచే అభ్యర్థులు ముందస్తుగా డిపాజిట్ రూ.50వేలు చెల్లించాలని వారు పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సూచించిన సూచనలకు అనుగుణంగా తైబజార్ బహిరంగ వేలం కొనసాగు తుందని ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొనాలని సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానం

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 28)ః వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులను బోధించడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జె. మల్లయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్, పొలిటికల్, సైన్స్, మ్యాథ్స్, ఫిజిక్స్ కంప్యూటర్ సైన్స్, జువాలజీ, బోటనీ, కామర్స్ సబ్జెక్టులలో ఒక్కో పోస్టు ఉందన్నారు. సంబంధిత సబ్జెక్టులలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం, ఇతరులకు 55 శాతం పీజీ మార్కులు ఉండాలన్నారు. పీహెచ్డీ, నెట్, సెట్, బోధనా అనుభవం గలవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పిహెచ్డి, నెట్, సెట్ గల అభ్యర్థులు అందుబాటులో లేనప్పుడు అర్హులైన పీజీ అభ్యర్థులను తీసుకుంటామన్నారు. అర్హులైన వారు జులై 2 తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు కళాశాలలో దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు 9347 053 673, 98660 99 526 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## అనురాగ్ యూనివర్సిటీలో 36 గంటల జాతీయస్థాయి హ్యాకథాన్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 28):మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో సి ఎస్ సి విభాగం ఆధ్వర్యంలో జాతీయస్థాయి హ్యాకథాన్ టెక్ హ్యాక్ టెక్ హ్యాక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మనీష్ గుప్తా,మనీష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగమైన, ఎంటర్ప్రేన్యూర్ షిప్ అయినా ప్రణాళిక బద్ధంగా నియమ నిబద్ధతతో కూడిన కఠోర పరిశ్రమ ఉంటేనే విజయం సాధిస్తారని, ఇలాంటి హ్యాకథాన్ లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, మెలుకువలు నేర్చుకోవడంతోపాటు నాయకత్వ లక్షణాలు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవడానికి తోడ్పడతాయని తెలిపారు. 36 గంటల హ్యాకథాన్ లో దేశవ్యాప్తంగా వివిధ విద్యాలయాలనుండి సుమారు 500 పైచిలుకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లు విష్ణుమూర్తి, విజయ్ కుమార్, సమన్వయకర్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.